జనవరి 2019

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

LVPEI So that all may see

## నూతన సంవత్సర శుభాకాంక్షలు


### సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)




13వ ఆక్యులోప్లాస్టీ ఎగ్జిట్ కాంపిటెన్సీ శిక్షణ డిసెంబర్ 2వ తేదీన విజయవాడ ప్రాంగణంలో వ్యవస్థ అంతటిలోని మొదటి సంవత్సర కాంప్రిహెన్సివ్ ఫెల్లోలకు నిర్వహించబడింది. శిక్షణ ఆక్యులోప్లాస్టీ, ఆర్బిట్, ఆక్యులర్ ఆంకాలజీ మరియు డాక్రయాలజీతో పాటు ద్వితీయశ్రేణి కేంద్రాలలో అత్యంత సాధారణ ఆక్యులోప్లాస్టీ స్థితులను నిర్వహించడంవంటి అంశాలను కవర్ చేసింది.



ఎల్విపిఇఐ వ్యవస్థ మరియు భాగస్వామ్య ఆసుపత్రులలోని ఆప్టీషియన్లకు పంపిణీ మరియు పదునుచేసే నైపుణ్యాలలో ఒక వర్క్‌షాప్ డిసెంబర్ 21-22 తేదీలలో హైదరాబాద్‌లోని బ్రియన్ హోల్డేన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్టోమెట్రీ అండ్ విజన్ సైన్సెస్‌లో నిర్వహించబడింది. సేవా ఫౌండేషన్ మద్దతునిచ్చిన ఈ వర్క్‌షాప్ రీటైల్ సలహాలు, సాంకేతికతలు మరియు నైపుణ్యాలపై కేంద్రీకరించింది.




నిరంతర వృత్తి అభివృద్ధి శిక్షణా కార్యక్రమం డిసెంబర్ 7-8 తేదీలలో భువనేశ్వర్ ప్రాంగణంలో నిర్వహించబడింది. శిక్షణలోని అంశాలు: అంతర్గత నైపుణ్యాలు, సమయ నిర్వహణ, నాయకత్వ నైపుణ్యాలు; లక్ష్య సాధన ఎల్విపిఇఐ విలువలు మరియు ప్రమాణాలు.



రోగి సంరక్షణా సిబ్బందికి ఒక అంతర్గత నైపుణ్యాల శిక్షణా కార్యక్రమాన్ని భువనేశ్వర్‌లోని కళింగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ ఫాకల్టీ శ్రీ దిబ్య రంజన్ సాహూ డిసెంబర్ 9వ తేదీన భువనేశ్వర్ ప్రాంగణంలో నిర్వహించారు. రోగులతో మరియు ఫోనులో ప్రశ్నలతో వ్యవహరించడం మరియు శస్త్రచికిత్స కౌన్సిలింగ్ అందించడం ఇందులో ముఖ్యాంశాలు.

### గౌరవాలు & పురస్కారాలు

జైపూర్‌లో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకూ జరిగిన విట్రియో రెటినా సొసైటీ ఆఫ్ ఇండియా (విఆర్ఎస్ఐ) వార్షిక సమావేశంలో:



- జయ్ ఛబ్లానీ ప్రారంభ 'సంపెరుమాళ్సామి యువ పరిశోధకులు' పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన 'కొరొయిడల్ ఇమేజింగ్ బయోమార్కర్స్' అంశంపై ప్రసంగించారు.
- తపస్ రంజన్ పధి పహ్వా పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన 'సా-టూత్ షంట్: ఎ మార్కర్ ఆఫ్ బేబీస్ ట్రీటెడ్ విత్ ఇంట్రావిట్రియల్ యాంటీ-వీఈజిఎఫ్ ఫర్ అగ్రెసివ్ పోస్టీరియర్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ' అంశంపై ప్రసంగించారు.




తన పరిశోధన 'ఫ్రం ఇన్ఫెక్షన్ టు ఆటోఇమ్యూనిటీ ఇన్ ఎన్ ఇమ్యూన్ ప్రివిలేజ్డ్ ఆర్గన్: ఎ కేస్ స్టడీ ఇన్ ట్యూబర్క్యులోసిస్ ఆఫ్ ది ఐ' కొరకు సౌమ్యవ బసుకు వెల్కం ట్రస్ట్/డిబిటి ఇండియా అలయన్స్ ఇంటర్మీడియట్ ఫెల్లోషిప్ ప్రదానం చేయబడింది.

రమేష్ కేకున్నయ అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీచే పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ & స్ట్రాబిస్మస్ ప్రోగ్రాం కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు.

శుభబ్రత చక్రవర్తి (ఎ) అసోసియేషన్ ఫర్ రిసర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ (ఆర్వో) గ్లోబల్ మెంటార్‌షిప్ ప్రోగ్రాం 2019కు మార్గనిర్దేశకులుగా ఎంపికయ్యారు, మరియు (బి) గుహా రిసెర్చ్ కాన్ఫరెన్స్ (జిఆర్‌సి)కు ఉపాధ్యక్షులుగా పదోన్నతి పొందారు.

సైనియోస్ హెల్త్, క్లినికల్ ఆపరేషన్స్ ఎల్విపిఇఐ 'సఫైర్ అండ్ టోపాజ్' అధ్యయనానికి సైట్ అప్రిసియేషన్ పురస్కారాన్ని బహూకరించారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులు డా దివ్య బాలక్రిష్ణన్ పురస్కారాన్ని అందుకున్నారు.




డిసెంబర్ 21-23 తేదీలలో జరిగిన విమెన్ ఆప్తల్మాలజిస్ట్స్ సొసైటీ (డబల్యూఓఎస్) వార్షిక సమావేశంలో పురస్కారాలు:

సుభద్రా జలాలీ: (ఎ) విమెన్ ఫర్ సోషల్ ఛేంజ్ (బి) ఇంటర్నేషనల్ హీరోస్ పురస్కారం

శిరీషా సెంథిల్: ఇంటర్నేషనల్ హీరోస్ పురస్కారం

సోమశిలా మూర్తి: "ఆమె అద్భుతమైన ప్రయాణం" కొరకు సన్మానం

సంకీర్త్ గంగాఖేద్కర్ కొరియా సియోల్‌లోని కోఎక్స్‌లో 2018 డిసెంబర్ 14-16 తేదీలలో జరిగిన ఏషియా పసిఫిక్ విట్రియో-రెటీనా సొసైటీ (ఎపివిఆర్ఎస్) 12వ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి కొరియన్ రెటీనా సొసైటీ ట్రావెల్ గ్రాంట్ 2018 గెలుచుకున్నారు.

ఎల్విపిఇఐ డిసెంబర్ 3వ తేదీన వైద్య పర్యాటక ప్రోత్సాహానికి ఇచ్చే ఇండీవుడ్ హాస్పిటాలిటీ ఎక్సలెన్స్ పురస్కారాన్ని గెలుచుకున్నది.



## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ నిర్వహించిన సమీకృత సరదా శిబిరాలు:






- హైదరాబాద్‌లో డిసెంబర్ 1వ తేదీన లియోనియా స్పాష్‌లో దృష్టి సమస్యలున్న పిల్లలు, వారి కుటుంబాలు, ఎల్విపిఇఐ సిబ్బంది మరియు స్వచ్ఛంద కార్యకర్తలతోసహా 492మందికి శిబిరం నిర్వహించబడింది.
- భువనేశ్వర్‌లో డిసెంబర్ 8వ తేదీన దృష్టిలోపం మరియు ఇతర బహుళ వైకల్యాలున్న 51మంది పిల్లలు మరియు వారి కుటుంబాలకు శిబిరాన్ని నిర్వహించారు.
- విజయవాడలో డిసెంబర్ 14వ తేదీన నిర్వహించిన శిబిరంలో 100కు పైగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలు మరియు వయోజనులు, వారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ తన 5వ విద్యాదినోత్సవాన్ని డిసెంబర్ 8వ తేదీన కిస్మత్‌పూర్‌లోని బ్రియన్ హోల్డెన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్టోమెట్రీ అండ్ విజన్ సైన్సెస్ ప్రాంగణంలో జరుపుకున్నది. పట్టభద్రులైన 246మంది ఆప్తల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, విజన్ టెక్నీషియన్లు, ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంటులు మరియు డిప్లొమా ఇన్ ఐ హెల్త్ మేనేజ్‌మెంట్ మరియు డిప్లొమా ఇన్ కమ్యూనిటీ ఐ హెల్త్ పట్టభద్రులు పాల్గొన్న ఈ దినోత్సవంలో హైదరాబాద్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ ఉదయ్ బి దేశాయ్ కీలక ఉపన్యాసకులు.

హార్వర్డ్‌లోని మాస్సచుసెట్స్ ఐ అండ్ ఇయర్ ఇన్ఫర్మరీ మరియు ఎల్విపిఇఐల మధ్య గ్రాండ్ రౌండ్స్ శృంఖలలో మొదటిది డిసెంబర్ 20వ తేదీన నిర్వహించబడింది. జ్ఞానం మార్పిడి మరియు నిరంతర వైద్య విద్య లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫాకల్టీ మరియు ఫెల్లోలు పాల్గొన్నారు.

ప్రారంభమయిన ఒక సంవత్సరంకన్నా కొద్దిగా ఎక్కువ సమయంలోనే ఎల్విపిఇఐలోని బోస్టన్‌సైట్ లెన్స్ మాన్యుఫాక్చరింగ్ లాబ్ 1000వ లెన్స్ పంపిణీ చేసి డిసెంబర్ 28వ తేదీన ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. ఈ సంఖ్యలో తిరిగి చేయబడిన లెన్సులుకూడా ఉన్నాయి.

డా అమోల్ డి కులకర్ణి, రెటీనా నిపుణులు, ఎస్ఎస్ఎం హెల్త్, డేవిస్ డ్యూప్రే డీన్ ఐకేర్, అడ్జంక్ట్ అసిస్టెంట్ క్లినికల్ ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తల్మాలజీ, యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్; అతిథి ఉపన్యాసం, డిసెంబర్ 5.

ప్రొఫెసర్ రామమూర్తి, డిఎంఎస్‌బి డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ & స్ట్రాటజీ; అతిథి ఉపన్యాసం, డిసెంబర్ 19

## ప్రారంభోత్సవాలు




ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆకివీడులో ఎల్విపిఇఐ 19వ ద్వితీయశ్రేణి కేంద్రమయిన లయన్ పేరూరి వెంకటేశ్వర్లు & కాశీరత్నమ్మ ఐ సెంటర్లో ఔట్ పేషంట్ సేవలు డిసెంబర్ 10వ తేదీన ప్రారంభమయ్యాయి. ఆవరణను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆకివీడు మెడికల్ సొసైటీ అందజేసారు.

## వార్షికోత్సవాలు

21వ వార్షికోత్సవం – జాస్తి వి రమణమ్మ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, హైదరాబాద్, తెలంగాణా; 1 డిసెంబర్

14వ వార్షికోత్సవం – నందిపేట విజన్ సెంటర్, నిజామాబాద్ జిల్లా, తెలంగాణా; 1 డిసెంబర్

1వ వార్షికోత్సవం – నాట్కో ఐ సెంటర్, కొత్తూరు, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా; 2 డిసెంబర్

14వ వార్షికోత్సవం – నవీపేట్ విజన్ సెంటర్, నిజామాబాద్ జిల్లా, తెలంగాణా; 2 డిసెంబర్

3వ వార్షికోత్సవం – తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్,తెలంగాణా; 11 డిసెంబర్

3వ వార్షికోత్సవం – అర్జున్ వనే సెంటర్, బెర్హంపూర్, గంజాం జిల్లా ఒడిషా; 13 డిసెంబర్

8వ వార్షికోత్సవం – చోడవరం విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

8వ వార్షికోత్సవం – శృంగవరపుకోట విజన్ సెంటర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

5వ వార్షికోత్సవం – మెలయపుట్టి విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

5వ వార్షికోత్సవం – పైడి భీమవరం విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

5వ వార్షికోత్సవం – నర్సాపూర్ విజన్ సెంటర్, నిర్మల్ జిల్లా, తెలంగాణా; 14 డిసెంబర్

20వ వార్షికోత్సవం – గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్‌నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ఐకేర్), 17 డిసెంబర్

6వ వార్షికోత్సవం – మైలవరం విజన్ సెంటర్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్; 17 డిసెంబర్

11వ వార్షికోత్సవం – జన్నారం విజన్ సెంటర్, మంచిర్యాల జిల్లా, తెలంగాణా; 18 డిసెంబర్

22వ వార్షికోత్సవం – భోస్లే గోపాలరావు పాటిల్ ఐ సెంటర్, ముధోల్, నిర్మల్ జిల్లా, తెలంగాణా; 20 డిసెంబర్

5వ వార్షికోత్సవం – టెక్కలి విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 20 డిసెంబర్

2వ వార్షికోత్సవం – పలమనేరు విజన్ సెంటర్, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 23 డిసెంబర్

2వ వార్షికోత్సవం – రాయచోటి విజన్ సెంటర్, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్; 24 డిసెంబర్

11వ వార్షికోత్సవం – జైనూర్ విజన్ సెంటర్, ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణా; 27 డిసెంబర్

5వ వార్షికోత్సవం – ఆర్ కె మఠ్ విజన్ సెంటర్, హైదరాబాద్,తెలంగాణా; 27 డిసెంబర్

4వ వార్షికోత్సవం – మొవ్వ నాగ సూరమ్మ విజన్ సెంటర్, నర్సాయపాలెం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 28 డిసెంబర్

7వ వార్షికోత్సవం – కె కోటపాడు విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 29 డిసెంబర్

7వ వార్షికోత్సవం – కాశింకోట విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 29 డిసెంబర్

7వ వార్షికోత్సవం – కొత్తవలస విజన్ సెంటర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 29 డిసెంబర్


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటీ సెంటర్: 91 40 39171600/39171601
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org